RNI-TELTEL/2017/72695

13 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :159

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఈ నెల 19, 20 తేదీల్లో సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన

- జిల్లాల్లో పర్యటించనున్న సీఎం కేసీఆర్
- ఈ నెల 19న మెదక్ జిల్లాలో పర్యటన
- ఈ నెల 20న సూర్యాపేట జిల్లాలో పర్యటన
- జిల్లా కలెక్టరేట్ భవనాలు, ఎస్పీ కార్యాలయాలకు ప్రారంభోత్సవం
- నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీని కూడా ప్రారంభించనున్న సీఎం కేసీఆర్




వివరాలు 2లో..

## జీతాలిచ్చే పరిస్థితి లేదు..నేనేం చేయలేను..

### ప్రశ్నించిన ప్రజలకు మంత్రి మల్లారెడ్డి ఆన్సర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంత్రి మల్లారెడ్డికి సొంత నియోజకవర్గంలో నిరసనలు తప్పడంలేదు. శామీర్ పేట మండలం అలియాబాద్ లో సమస్యలపై మంత్రిని నిలదీశారు స్థానికులు. కొన్నేండ్లుగా గ్రామంలో మురుగునీటి సమస్య ఉందని.. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకో వడంలేదని

వివరాలు 2లో..



## కాంగ్రెస్ వెన్నుపోటు వారసుడిని నమ్ముకుంది

మజ్లిస్ భుజంపై తుపాకీపెట్టి బీజేపీ, బీజేపీ భుజంపై తుపాకీపెట్టి కాంగ్రెస్ కాల్చే ప్రయత్నం

75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో దేశాన్ని బీజేపీ, కాంగ్రెస్ దోచుకున్నాయని ఆరోపణ

అసమర్థ పాలనకు కేరాఫ్, అవినీతి ప్రభుత్వాలకు చిరునామా అని విమర్శ

వివరాలు 2లో..



## మా ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని ఒప్పుకొని సిగ్గుపడు చంద్రబాబూ..

- 14 ఏళ్లు సీఎంగా ఉండి ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తిచేశాడా..?
- స్వార్థపూరిత అంశాలపై పెట్టిన శ్రద్ధ శ్రీకాకుళం మీద ఒక్క శాతమైనా పెట్టాడా..?
- 14 ఏళ్లలో ఉద్దానం సమస్య పరిష్కారం గురించి ఏనాడైనా ఆలోచన చేశాడా..?
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 23 సంస్థల్లో ఒక్కటైనా శ్రీకాకుళంలో నెలకొల్పాడా..?
- నేరేడు బ్యారేజీ సమస్యపై ఏనాడైనా ఒడిశా సీఎంతో సంప్రదింపులు జరిపాడా..?
- బ్యాక్‌వర్డ్ క్లాసులను వాడుకోవడం తప్ప.. పరిపాలనలో ప్రాధాన్యత ఇచ్చాడా..?
- ఎన్నికల ముందు బహుదా, వంశధార అనుసంధానం పేరుతో రూ.6 వేల కోట్ల దోపిడీకి స్కెచ్ వేశాడు
- మా ప్రభుత్వంపై ఆరోపణలు, నిందలు వేసే అర్హత, అవకాశం చంద్రబాబుకు లేదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** శ్రీకాకుళం: "14 సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగా పనిచేసి ఒక్క ప్రాజెక్టు పూర్తిచేశానని చెప్పగలడా..? ఈ జిల్లాలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు వంశధారను ఏనాడైనా చంద్రబాబు పట్టించుకున్నాడా..? స్వార్థపూరిత అంశాలపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం శ్రీకాకుళం ప్రాంతంలోని ప్రాజెక్టు పట్ల పెట్టాడా..? దయచేసి విధ్వంసం అనే మాటను ఉపసంహరించుకొని, శ్రీకాకుళం ప్రాంతానికి ఏమీ చేయలేకపోయానని ఒప్పుకొని చంద్రబాబు సిగ్గుపడాల్సిన అవసరం ఉంది" అని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన

వివరాలు 2లో..

## ఓటు వేసి గెలిపిస్తే పారిపోతావా? రాజీనామా చెయ్!

### విశాఖ ఎంపీపై ఊగిపోయిన పవన్ కల్యాణ్

- ఓయూ విద్యార్థులు ఉద్యమించినట్లు ఉత్తరాంధ్ర విద్యార్థులు గళమెత్తాలని సూచన
- దేవాలయాలు, మసీదులు, చర్చి స్థలాలను కబ్జా చేస్తున్నారని ఆగ్రహం
- విశాఖ నగరాన్ని వైసీపీ నేతలు చెడగొడుతున్నారని ఆరోపణ
- దోచుకుంటూ వెళ్తే ఉత్తరాంధ్ర డంపింగ్ యార్డ్‌గా మారుతుందని హెచ్చరిక

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడోరోజైన శనివారం విశాఖలోనే పర్యటించారు. సిరిపురం జం క్షన్ దగ్గరి సీబీసీఎన్సీ భూములను పరిశీలించారు. ఈ భూములను ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆక్రమించారని ఆరోపించారు. ఇక్కడి నాలుగు



## పేదల డబుల్ బెడ్రూం ఇళ్లపై సెప్టెంబరు 4న విశ్వరూప ధర్నా




పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లపై బీజేపీ ఉద్యమం

కార్యాచరణ వెల్లడించిన కిషన్ రెడ్డి

కేసీఆర్ ది రజాకార్ల ప్రభుత్వమని విమర్శలు

డబుల్ బెడ్రూం ఇళ్లు అందాలంటే బీజేపీ సర్కారు రావాలని వెల్లడి

వివరాలు 2లో..

## 11 ఎకరాల్లో రూ.100 కోట్లతో సంత్ రవిదాస్ స్మారకం.. భూమిపూజ చేసిన ప్రధాని



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటించారు. సాగర్ జిల్లాలో ఆధ్యాత్మిక కవి, సంఘ సంస్కర్త సంత్ రవిదాస్ స్మారక నిర్మాణానికి భూమిపూజ చేశారు మోదీ. 11 ఎకరాల్లో రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆలయానికి శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో..

# సుప్రీం కోర్టుకంటే పవన్ కల్యాణ్ గొప్పవాడా..?

రుషికొండపై నిర్మాణాలకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది

రుషికొండపై ఏం అక్రమాలు జరిగాయో పవన్ సమాధానం చెప్పాలి

విశాఖను క్రైమ్ సిటీగా, అక్కడి ప్రజలను అవమానించేలా పవన్ మాటలు

ఒక్క ఎమ్మెల్యే కూడా లేని పవన్ కల్యాణ్ ప్రతిపక్ష నాయకుడా..?

ప్రభుత్వ భూములను అభివృద్ధి చేస్తుంటే పవన్‌కు బాధేంటి..?

విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి విషం చిమ్ముతున్నారు

పవన్, చంద్రబాబులపై పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా మండిపాటు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని సీఎం వైయస్ జగన్ విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి చంద్రబాబు, పవన్ కల్యాణ్ విషం చిమ్ముతున్నారని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. విశాఖను అంతర్జాతీయ సిటీగా తీర్చిదిద్దాలని వైయస్‌ఆర్ సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంటే.. పవన్ మాత్రం విశాఖను క్రైమ్ సిటీగా, అక్కడి ప్రజలను అవమానించే విధంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు ఏ సబ్జెక్ట్ గురించి మాట్లాడితే దాన్నే రీమేక్ చేస్తూ పవర్ స్టార్ కాస్త.. రీమేక్ స్టార్‌లా మారిపోయాడని ఎద్దేవా చేశారు. రుషికొండను బోడి కొండను చేశారని, బోడి వెదవలంతా బోడి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రుషికొండ పర్యటన పేరుతో పవన్ హడావుడి చేశాడన్నారు. తిరుపతిలో మంత్రి ఆర్కే రోజా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. రుషికొండపై నిర్మాణాలకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చిందని, నిర్మాణాలు ఆపేయాలని కోర్టు ఎక్కడా చెప్పలేదన్నారు. కోర్టుకంటే పవన్ కల్యాణ్ గొప్పవాడా..? అని ప్రశ్నించారు. రుషికొండపై ఏం అక్రమాలు జరిగాయో పవన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ కేసు హైకోర్టులో ఉందని, ప్రభుత్వం చేసే ప్రతి డెవలప్‌మెంట్ ఎప్పటికప్పుడు అఫిడవిట్ రూపంలో అందిస్తున్నామని, కోర్టు మార్పులు చెబితే అవి ప్రభుత్వం చేస్తుంది.. పవన్‌కు మధ్యలో బాధేంటి..?

వివరాలు 2లో..

# తెలంగాణలో గ్రూప్-2 పరీక్ష వాయిదా

షెడ్యూల్ ప్రకారం ఈ నెలాఖరున గ్రూప్-2 పరీక్ష

మూడు నెలలు వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళన

గురువారం నాడు టీఎస్ పీఎస్ సీ కార్యాలయ ముట్టడి

సీఎస్ శాంతికుమారికి దిశానిర్దేశం చేసిన సీఎం కేసీఆర్

టీఎస్ పీఎస్ సీతో చర్చించి కీలక నిర్ణయం ప్రకటించిన సీఎస్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఈ నెల 29, 30 తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 పరీక్ష వాయిదా పడింది. ఈ పరీక్షను నవంబరులో నిర్వహించ నున్నారు. గ్రూప్-2 పరీక్షను 3 నెలలు వాయి దా వేయాలంటూ అభ్యర్థులు గురువారం నాడు టీఎస్ పీఎస్ సీ కార్యాలయాన్ని ము ట్టడించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ సీఎస్ శాంతికుమారితో చర్చించారు. గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై టీఎస్ పీఎస్ సీతో చర్చించాలని సూచించారు. ముమ్మందు విడుదల చేసే నోటిఫికేషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కేసీఆర్ స్పష్టం చేశారు. అనంతరం, సీఎస్ శాంతికుమారి టీఎస్ పీఎస్ సీ చైర్మన్, సెక్రటరీతో సమావేశమై సీఎం కేసీఆర్ సూచించిన మేరకు చర్చలు జరిపారు. ఆపై, గ్రూప్-2 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవల



వరుసగా పోటీ పరీక్షలు నిర్వహిస్తుండడంతో, తాము ఏ పరీక్షకు కూడా సరిగా సన్నద్ధం కాలేకపోతు న్నామన్నది తెలంగాణ నిరుద్యోగుల వాదన. ఈ కారణంగానే వారు గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు ఈ నెల 21 వరకు జరగనుండగా, జూనియర్ లెక్చరర్ నియామక పరీక్షలు వచ్చే నెల 12 నుంచి అక్టోబరు 3 వరకు నిర్వహించనున్నారు. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలాఖరున గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే సీఎం కేసీఆర్ జోక్యంతో పరీక్షలు వాయిదా వేశారు.

# మా ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని ఒప్పుకొని సిగ్గుపడు చంద్రబాబూ..

- మొదటి పేజి తరువాయి

ప్రసాదరావు అన్నారు. వంశధార ప్రాజెక్టును డిసెంబర్‌లోగా పూర్తిచేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేయబోతున్నారని చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇన్నేళ్లలో రూ.4 వేల కోట్ల అతిపెద్ద పెట్టుబడితో శ్రీకాకుళం ప్రాంతంలో పోర్టు నిర్మిస్తున్న ఘనత సీఎం వైయస్ జగన్‌కే సొంతమన్నారు. ఉద్దానం సమస్య పరిష్కారానికి రూ.700 కోట్లు ఖర్చు చేసి హీరమండలం నుంచి పైపులైన్ ద్వారా శుద్ధ జలాలను రప్పిస్తున్నారు ఇదీ వైయస్ జగన్ ఘనతే.. చంద్రబాబు నాయుడు ఏనాడైనా శ్రీకాకుళం ప్రాంతం గురించి, ఉద్దానం సమస్య పరిష్కారం గురించి ఆలోచన చేశాడా..? ఏ అర్హత ఉందని శ్రీకాకుళం గురించి మాట్లాడుతున్నాడని మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏం మాట్లాడారంటే..

దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో సుమారు 63 శాతం పనులు పూర్తయ్యాయి. 14 సంవత్సరాల కాలంలో చంద్రబాబు కేవలం 22 శాతం పనులు మాత్రమే చేశాడు. అలాంటి వ్యక్తి ఈ ప్రభుత్వం ఏం చేసిందని అడుగుతున్నాడు. వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్‌లో 19 టీఎంసీ నింపడానికి అవసరమైన నేరేడు వద్ద కట్టాల్సిన బ్యారేజీకి ఒడిశాతో వివాదం ఉందని సీఎం వైయస్ జగన్ స్వయంగా ఒడిశా సీఎం వద్దకు వెళ్లి సంప్రదింపులు జరిపారు. తరువాత ఒడిశా ప్రభుత్వం సుప్రీం కోర్టులో మరో పిటీషన్ వేస్తే.. సమస్య పరిష్కారానికి సమయం పడుతుందేమోనని రూ.2 వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి గొట్టా బ్యారేజీ వద్దే లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసి సుమారు రూ.170 కోట్లను కేటాయించి టెండర్లు పిలిచి, పనులు ఖరారు చేసి మరో 3%--%4 నెలల్లో అది పూర్తిచేసి గొట్టా బ్యారేజీ నుంచే 19 టీఎంసీని లిఫ్ట్ చేసుకునేలా ఆలోచన చేసి పనులకు శ్రీకారం చుట్టిన నాయకుడు సీఎం వైయస్ జగన్. 1955లో ప్రారంభమైన ప్రాజెక్టు ఒడిశాతో వివాదం ఉన్నందు వల్ల వదిలేస్తే.. 14 సంవత్సరాల్లో ఏనాడైనా ముఖ్యమంత్రిగా సంప్రదింపులకు వెళ్లాడా..? ట్రిబ్యునల్‌లో పరిష్కరించే చొరవ చూపాడా..? మా ప్రభుత్వంపై ఆరోపణలు, నిందలు వేసే అర్హత, అవకాశం చంద్రబాబుకు ఎక్కడుంది. ఉద్దానం ప్రాంతం దేశంలోనే ప్రధానమైన సమస్యతో అట్టుడికిపోతోంది. గ్రౌండ్ వాటర్ తాగడం వల్లే కిడ్నీ వ్యాధులు వచ్చి చనిపోతున్నారని పరిశోధనలో తేలితే.. 14 ఏళ్లు సీఎంగా ఉండి ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నమే చంద్రబాబు చేయలేదు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇచ్ఛాపురం, పలాస వెళ్లి సమావేశాలు పెట్టి వారి ఉపశమనం కోసం కొన్ని కార్యక్రమాలను ప్రకటించారు. ఉద్దానం ప్రాంతానికి రక్షిత మంచినీటిని అందించేందుకు హీరమండలం బ్యారేజీ నుంచి పైప్‌లైన్ ద్వారా ఉద్దానం ప్రాంతం మొత్తానికి తాగునీరు అందించేందుకు రూ.700 కోట్లతో పనులు చేపట్టారు. ట్రయల్ రన్ కూడా పూర్తయి.. మరో కొద్ది రోజుల్లో ప్రారంభించబోతున్నాం.

ఒక ప్రభుత్వ కాలంలో, ఒక ప్రధానమైన సమస్యకి దశాబ్దాలుగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు ఆలోచన కూడా చేయని పనిని.. ఒక టర్మ్‌లో అది కూడా 4 సంవత్సరాల్లోనే పూర్తి చేయడం అద్భుతం. శాశ్వతంగా కిడ్నీ సమస్యలు రాకుండా ఉండేలా శుద్ధ జలాలు, ఇప్పటికే వైద్యం చేయించుకుంటున్న వారు ఏ పనీ చేయలేరు కాబట్టి ప్రతి నెలా రూ.10 వేల పెన్షన్ అందించడం, కిడ్నీ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూర్తిచేశాం.. ఆస్పత్రికి కూడా మరో నాలుగు నెలల్లో ప్రారంభించబోతున్నాం.. సీఎం వైయస్ జగన్ వచ్చిన తరువాత అవసరమైన డయాలసిస్ సెంటర్లు పెట్టి ఆదుకున్నారు. ఉద్దానం సమస్యపై ఈరోజు విమర్శించే ఒక్క వార్త కూడా లేదు. ఇది కదా నిజమైన ప్రభుత్వం.

14 సంవత్సరాల్లో చంద్రబాబు ఇలా చేసిన ఒక్క సంఘటన అయినా ఉందా..? రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాంత ప్రజలు పడుతున్న సమస్యను గుర్తించి పరిష్కరించామని చంద్రబాబు చెప్పగలడా..? అలాంటి వ్యక్తి శ్రీకాకుళం వచ్చి ఈ ప్రాంతం పట్ల అభిమానం ఉన్నట్టుగా చెబుతున్నాడు.

విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు 23 సంస్థలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే.. 13 జిల్లాల్లో ఒకటైన శ్రీకాకుళంలో ఒక్క సంస్థ కూడా పెట్టని చంద్రబాబుకు ఈ ప్రాంతం పట్ల ప్రేమ ఉందా..? సమానంగా పంచినా 23 సంస్థల్లో జిల్లాకు రెండు రావాలి కదా..మరి శ్రీకాకుళంలో ఎందుకు స్థాపించలేదు. అలాంటి వ్యక్తి శ్రీకాకుళం మీద కపట ప్రేమ చూపిస్తున్నాడు. టెక్కలి ప్రాంతంలోని ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు మహానేత వైయస్‌ఆర్ మంజూరు ఇచ్చారు. చంద్రబాబు వచ్చిన తరువాత దాన్ని ఆపేశారు. ప్రస్తుతం మా ప్రభుత్వం భూసేకరణ కోసం, ఆర్ అండ్ ఆర్ అమలు చేయడం కోసం, ప్రాజెక్టు పూర్తి చేయడం కోసం దాదాపు రూ.800 కోట్లు మంజూరు ఇచ్చింది. ఇప్పుడు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రాజెక్టులో 20 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయి. దీంట్లో చంద్రబాబు చేసిందేమీ లేదు. తోటపల్లి గురించి మాట్లాడుతున్నాడు.. 2004కు ముందు చంద్రబాబు కొబ్బరికాయ కొట్టాడు.. కానీ పైసా ఖర్చు చేయలేదు. 90 శాతం పనులు మహానేత వైయస్‌ఆర్ హయాంలోనే పూర్తయ్యాయి. 2014లో అధికారంలోకి వచ్చి 10 శాతం పనులు పూర్తి చేసి ఆ ప్రాజెక్టు నాదే అని చంద్రబాబు చెప్పుకుంటున్నాడు. ఇలా ఆపాదించుకోవడం వల్ల ప్రయోజనం ఏంటో చంద్రబాబు చెప్పాలి.

శ్రీకాకుళం ప్రాంతంలో రూ.4 వేల కోట్లతో మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేస్తే అందరూ అవహేళన చేశారు. ఈరోజు విష్ణుచక్రం, మూలపేట గ్రామానికి వెళ్లి చూస్తే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్ద ఎత్తున శ్రీకాకుళం జిల్లాలో పెట్టుబడి పెట్టిన ప్రభుత్వం వైయస్ జగన్ ప్రభుత్వం. పోర్టు నిర్మాణానికి మొదటి దశలో రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. బుడగట్లపాలెం వద్ద రూ.400 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తున్నాం. మంచినీళ్ల పేట వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నాం. పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి లేదని చంద్రబాబు మాట్లాడుతున్నాడు.. బాబు ఉద్దేశంలో అభివృద్ధి అంటే ఏంటీ..? బహుదా, వంశధార అనుసంధానం అని ఎన్నికల ముందు రూ.6 వేల కోట్లతో అంచనా వేశాడంట.. ఏ ఒక్క ఎకరం అయినా అదనంగా కలుస్తుందా..? కేవలం దోపిడీ కోసం రూ.6 వేల కోట్లతో చంద్రబాబు స్కెచ్ వేశాడు. అదృష్టవశాత్తు 2019లో ప్రజలు వైయస్‌ఆర్ సీపీని ఎన్నుకున్నారు కాబట్టే చంద్రబాబు దుర్వినియోగానికి అడ్డుకట్ట పడింది. శ్రీకాకుళం ప్రాంతంపై చిత్తశుద్ధితో చంద్రబాబు పనిచేసిన ఒక్క సంఘటన కూడా లేదు. బలహీనవర్గాలను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చాడే తప్ప.. బలహీనవర్గాలకు చంద్రబాబు చేసిందేమీ లేదు. మంత్రివర్గంలో ఏనాడైనా బ్యాక్‌వర్డ్ క్లాసులకు ప్రాధాన్యం ఇచ్చారా..? పరిపాలనలో ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా..? ఎలా బలహీనవర్గాలను ఆదుకున్నానని చెప్పలగవు చంద్రబాబూ..? రూ.150 కోట్లతో నాగావళి నది వద్ద బ్యూటిఫికేషన్ చేశానని చంద్రబాబు చెబుతున్నాడు.. అది ఎక్కడుందో ఎవరైనా చూపించగలరా..? దయచేసి చంద్రబాబు విధ్వంసం అనే మాటను ఉపసంహరించుకొని, శ్రీకాకుళం ప్రాంతానికి ఏదీ చేయలేదని ఒప్పుకొని సిగ్గుపడాల్సిన అవసరం ఉంది.

# కాంగ్రెస్ వెన్నుపోటు వారసుడిని నమ్ముకుంది

మజ్లిస్ భుజంపై తుపాకీ పెట్టి తమ పార్టీని కాల్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుండగా, బీజేపీ భుజంపై తుపాకీ పెట్టి కాంగ్రెస్ తమను కాల్చేందుకు కుతంత్రం చేస్తోందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం బీజేపీ, కాంగ్రెస్‌లకు లేదన్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వారసుడిని నమ్ముకొని వెన్నెముకలేని పార్టీగా మిగిలిందన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్, బీజేపీలు దేశాన్ని దోచుకున్నాయన్నారు.

ఏఐసీసీ అంటే అఖిల భారత కరప్షన్ పార్టీ అని, బీజేపీ అంటే భ్రష్టాచార్ జనతా పార్టీ అని చురకలు అంటించారు. కానీ బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి అన్నారు. అసమర్థపాలనకు, అవినీతి ప్రభుత్వాలకు బీజేపీ, కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్ అన్నారు. ఆ పార్టీల దశాబ్దాల వైఫల్యమే రాష్ట్రానికి, దేశానికి శాపంగా మారాయన్నారు.

మేం తెలంగాణ రైతులకు రిష్తేదార్, మేం తెలంగాణ ప్రజలకు వఫాదార్... ఈ విషయం ప్రజలకూ తెలుసునన్నారు. బీఆర్ఎస్ ప్రతి పథకం దిల్ దార్ అని, ప్రతి నిర్ణయం దమ్ దార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇమాన్ దార్ అని, ప్రభుత్వం పూర్తిగా జిమ్మేదార్ అన్నారు. మా తొమ్మిదేళ్ల పరిపాలన

జోర్ దార్ అని, వచ్చే ఎన్నికల ఫలితాలు ధమాకే దార్.. దేశంలోనే తెలంగాణ మోడల్.. అసర్ దార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బేకార్ అని, కాంగ్రెస్ చరిత్ర అంతా భ్రష్టాచార్... కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మళ్లీ అంధకారమే అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మంత్రులు ధర్నా చేస్తే అరెస్ట్ చేయరు.. అధికార పార్టీకి ఒక న్యాయం.. విపక్షాలకు ఒక న్యాయమా..



రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు వేస్తోందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అభ్యర్థుల ఆకాంక్షల మేరకు గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ఒకే అభ్యర్థి ఒకే రోజు ఇన్ని పరీక్షలు ఎలా రాస్తాడని ప్రశ్నించారు. గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షను విరమించారు. పోటీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలని అన్నారు.

గ్రూప్ 2 పరీక్ష నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సిలబస్ మార్చారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మారిన సిలబస్ కు ఇప్పటి వరకు మెటీరియల్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తామంతా గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని కోరుతున్నామని చెప్పారు. సమస్యలపై శాంతియుతంగా పోరాడితే బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రశ్నిస్తే నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. సామాన్యులు, ఇతర పార్టీల నేతలు సమస్యలపై పోరాడితే మాత్రం అరెస్ట్ చేస్తారని.. మంత్రులు రోడ్లపైకి వస్తే ఎందుకు అరెస్ట్ చేయరని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యాయం...విపక్షాలకు ఒక న్యాయమా అని నిలదీశారు. పేపర్ లీకేజీలపై వేసిన సిట్ ఇంత వరకు రిపోర్టు ఇవ్వలేదన్నారు.

## సుప్రీం కోర్టుకంటే పవన్ కల్యాణ్ గొప్పవాడా..?

- మొదటి పేజి తరువాయి

అని ప్రశ్నించారు. పవన్ కళ్లు కల్యాణ్ జ్యువెలరీలో తాకట్టుపెట్టాడా..? దత్తతండ్రి చంద్రబాబు 33 వేల ఎకరాలు తీసుకుంటే నోట్లో హెరిటేజ్ ఐస్‌క్రీమ్ పెట్టుకున్నాడా..? అని ప్రశ్నించారు. ఒక్క ఎమ్మెల్యే కూడా లేని పవన్ కల్యాణ్ ప్రతిపక్ష నాయకుడు ఎలా అవుతాడని మంత్రి రోజా ప్రశ్నించారు. రుషికొండపై రామానాయుడు స్టూడియో పవన్‌కు కనబడలేదా..? అని నిలదీశారు. లోకేష్ తోడల్లుడు, బాలకృష్ణ అల్లుడు గీతం యూనివర్సిటీ కబ్జా పవన్‌కు కనబడలేదా..? అని ప్రశ్నించారు. విశాఖను పరిపాలన రాజధానిగా ఎంచుకున్న నాటి నుంచి చంద్రబాబు, పవన్ విషం చిమ్ముతున్నారని, ప్రభుత్వ భూములను అభివృద్ధి చేస్తుంటే పవన్‌కు బాధేంటి..? అని ప్రశ్నించారు. పనికిమాలిన పార్టీలకు చంద్రబాబు, పవన్ అధ్యక్షులు అని ఎద్దేవా చేశారు. చిరంజీవి, పవన్ ఇళ్లు బంజారాహిల్స్‌లో కొండపైనే ఉన్నాయని చెప్పారు.

## 11 ఎకరాల్లో రూ.100 కోట్లతో సంత్ రవిదాస్ స్మారకం.. భూమిపూజ చేసిన ప్రధాని

- మొదటి పేజి తరువాయి

అనంతరం సంత్ రవిదాస్ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధ్యప్రదేశ్‌లో రూ.4 వేల కోట్ల రోడ్ల విస్తరణ, రైల్వే అభివృద్ధి పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. రూ.2 వేల 475 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన కోట-బినా రైలు మార్గం డబ్లింగ్‌ను జాతికి అంకితం చేయనున్నారు. దాదాపు రూ.16 వందల కోట్లతో మొరికొరి- విదిష-హినోతియలను కలిపే 4 లైన్ల రోడ్ ప్రాజెక్టుతోపాటు, హినోతియా- మెహ్లువాలను కలిపే రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

**ఎవరీ సంత్ రవిదాస్..?**

నూతన సంత్? రవిదాస్? ఆలయాన్ని 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నగరా శైలిలో నిర్మించనున్నారు. ఈ ఆలయానికి రెండు ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయనున్నారు. సంత్ రవిదాస్ గురించి ఇప్పటి ప్రజలకు తెలిసేలా ఒక మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో రవిదాస్ తత్వబోధనలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. గ్రంథాలయం, సమావేశ మందిరం, జల కుండ్, భక్తి నివాస్‌లను కూడా నిర్మించనున్నారు. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భోజనశాల కూడా నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. 14వ శతాబ్దపు ఆధ్యాత్మిక కవి, సంఘ సంస్కర్తగా సంత్ రవిదాస్ ఖ్యాతి పొందారు. మధ్యయుగ కాలంలో భారతదేశంలో భక్తి ఉద్యమం బాగా ప్రాచుర్యం పొందింది. ఆ సమయంలో ప్రముఖుల్లో ఒకరిగా సంత్ రవిదాస్ కీర్తి గడించారు. ఇంతకుముందు.. సత్నా జిల్లాలోని మైహర్‌లో రూ.3.5 కోట్ల వ్యయంతో సంత్ రవిదాస్ ఆలయాన్ని ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం నిర్మించింది.

## ఓటు వేసి గెలిపిస్తే పారిపోతావా? రాజీనామా చెయ్!

- మొదటి పేజి తరువాయి

ఎకరాల భూమిని అధికార పార్టీ కబ్జా చేసిందని ధ్వజమెత్తారు. భూములను పరిశీలించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అధికార పార్టీ నేతలు దేవాలయాలు, మసీదులు, చర్చి స్థలాలు అన్నింటినీ కబ్జా చేస్తున్నారన్నారు. కబ్జాలకు పాల్పడితే జనసేన అడ్డుకుంటుందన్నారు.

విశాఖ చాలా ప్రశాంతమైన నగరమని, అలాంటి నగరాన్ని వైసీపీ నేతలు చెడగొడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇలా దోపిడీ చేస్తేనే తరిమేశారని, ఇప్పుడు ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇలా దోచుకుంటూ వెళ్తే ఉత్తరాంధ్ర డంపింగ్ యార్డ్‌గా మారుతుందని, కాబట్టి ఉత్తరాంధ్ర ప్రజలు, విద్యార్థులు దీనిపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ కోసం ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎలా పోరాటం చేశారో, అలాగే ఉత్తరాంధ్ర ఏయూ యూనివర్సిటీ విద్యార్థులు వైసీపీ నేతల దోపిడీపై గళమెత్తాలన్నారు.

ఇక్కడి ఎంపీ సిగ్గులేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజలు నీకు ఓటు వేసి గెలిపిస్తే... ఇక్కడి నుండి పారిపోతావా? అని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను ప్రశ్నించారు. ఎక్కడికో వెళ్లి వ్యాపారం చేస్తానని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నీకు చేతకాకుంటే రాజీనామా చెయ్.. మళ్లీ ఎన్నికలు వస్తాయి.. అని తీవ్రస్వరంతో హెచ్చరించారు. నీ అక్రమాలను, ఉత్తరాంధ్ర దోపిడీని మేం బయటకు తెస్తామని ఎంపీని హెచ్చరించారు. దేవాలయ, చర్చి, మసీదు ఆస్తులను దోచేశారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం వచ్చాక మీరు కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నారు. స్వయంగా జగన్ దొంగ అని తీవ్రవ్యాఖ్యలు చేశారు. సీఎంవోలోనే దొంగ సంతకాలు చేయడం దారుణమన్నారు. అధికారులను బెదిరిస్తున్నారేమో.. కానీ వారి ఒత్తిళ్లకు అధికారులు లొంగిపోవద్దని హితవు పలికారు. రౌడీలు, గూండాలు రాజ్యమేలితే పాలన ఇలాగే ఉంటుందన్నారు. ఉత్తరాంధ్ర భూములను ఎవరూ దోపిడీ చేయవద్దని తాము పోరాటం చేస్తున్నామన్నారు. విశాఖ వంటి కీలక పట్టణం ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టిలో ఉందన్నారు. ఈ నగరం దేశ భద్రతకు చాలా కీలకమన్నారు. తనలాంటి వారు బయటకు వస్తే ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని, తాను ప్రజలకు అభివాదం చేయవద్దు.. నమస్కారానికి ప్రతి నమస్కారం చేయవద్దు.. ఇవేం ఆంక్షలు? అని పవన్ ప్రశ్నించారు.

## పేదల డబుల్ బెడ్రూం ఇళ్లపై సెప్టెంబరు 4న విశ్వరూప ధర్నా

తెలంగాణలోని పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలన్న డిమాండ్ తో బీఆర్ఎస్ సర్కారుపై ఉద్యమ స్థాయిలో పోరాడాలని బీజేపీ నిర్ణయించుకుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు.

వచ్చే నెల 4వ తేదీన హైదరాబాద్ లో విశ్వరూప ధర్నా చేపడుతున్నామని ప్రకటించారు. ఈ నెల 16, 17 తేదీల్లో బస్తీల్లో సమస్యలపై బస్తీల బాట కార్యక్రమం ఉంటుందని, ఈ నెల 18న మండల కేంద్రాల్లో... ఈ నెల 23, 24 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని వివరించారు.

కేసీఆర్ ది రజాకార్ల ప్రభుత్వమని కిషన్ రెడ్డి విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందాలంటే బీజేపీ సర్కారు రావాలని స్పష్టం చేశారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలంటూ బీజేపీ ఇవాళ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ ధర్నాలో కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## జీతాలిచ్చే పరిస్థితి లేదు..నేనేం చేయలేను..

- మొదటి పేజి తరువాయి

నిలదీశారు. కరోనా తర్వాత పరిస్థితులు బాగా లేవని.. సొంత డబ్బులు అభివృద్ధికి ఖర్చు చేస్తున్నానని మల్లారెడ్డి సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు.

దీంతో స్థానికులు, మల్లారెడ్డికి మధ్య వాగ్వాదం జరిగింది. రేవంత్ రెడ్డిని..కిషన్ రెడ్డిని అడగండి అంటూ మల్లారెడ్డి బదులిచ్చారు. స్థానిక ఎమ్మెల్యేవు కాబట్టే మిమ్మల్ని అడుగుతున్నామని స్థానికులు నిలదీశారు. తనను ప్రశ్నించేవాళ్లంతా బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలేనని అన్నారు మల్లారెడ్డి. సమస్యలుంటే మీ లీడర్లను అడగండని బదులిచ్చారు. పోలీసులు వచ్చి స్థానికులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా స్థానికులు స్లోగన్స్ ఇవ్వడంతో.. మంత్రి అక్కడ నుంచి వెళ్లిపోయారు. సమస్యలపై ప్రశ్నిస్తే..మంత్రి దౌర్జన్యంగా మాట్లాడారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు స్థానికులు.

## ఈ నెల 19, 20 తేదీల్లో సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన

తెలంగాణ సీఎం కేసీఆర్ ఈ నెల 19, 20 తేదీల్లో జిల్లాల్లో పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 19న మెదక్ జిల్లాలో, ఈ నెల 20న సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం కేసీఆర్ వచ్చే శనివారం నాడు మెదక్ జిల్లాలో పర్యటించి జిల్లా కలెక్టరేట్ భవనం, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఆ మరుసటి రోజు సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా, జిల్లాలో కొత్తగా నిర్మించిన వైద్య కళాశాల కూడా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోనుంది.

# రాష్ట్రంలో రోజురోజుకూ సైకిల్ జోరు: మాజీమంత్రి ప్రత్తిపాటి



- పల్నాడు జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర
- లోకేష్ కు ఘన వీడ్కోలు పలికిన ప్రత్తిపాటి పుల్లారావు

**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట )ఆగస్టు 13:** రాష్ట్రంలో రోజురోజుకూ సైకిల్ జోరు పెరుగుతోందని తెలుగుదేశం పార్టీ గాలి వీస్తోందని మాజీమంత్రి తెదేపా సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. లోకేష్ యువగళం చంద్రబాబు పర్యటనలతో వైకాపా ఉక్కిరిబిక్కిరి అవుతోందని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ సింగిల్ డిజిట్ కే పరిమితం కానుందని ప్రత్తిపాటి తెలిపారు యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పొడపాడు సమీపంలోని గుంటూరు జిల్లా సరిహద్దు ప్రాంతంలో లోకేష్ కు పల్నాడు జిల్లా తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి సాదరంగా వీడ్కోలు పలికారు. లోకేష్ ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని వీడ్కోలు పలికారు. పల్నాడు జిల్లాలోకి యువగళం ప్రవేశించిన దగ్గర నుంచి పూర్తయ్యే వరకు లోకేష్ తో కలిసి ప్రత్తిపాటి పాదయాత్రలో నడిచారు. లోకేష్ కు వీడ్కోలు పలికిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ జనం నీరాజనాలు పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య యువగళం పాదయాత్ర అప్రతిహతంగా కొనసాగుతోందని పల్నాడులో యువగళం పాదయాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించిందన్నారు ఊహించని ప్రజాదరణతో పాదయాత్ర సాగుతోందని నియోజకవర్గాల్లోని ఓటర్లలో సగం మంది లోకేష్ పాదయాత్రకు తరలివస్తున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు పాదయాత్రకు వెల్లువలా జనం తరలివస్తున్నారని పల్నాడులో యువగళం పాదయాత్ర అనుకున్నదానికి మించి విజయవంతం అయ్యిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు ఎక్కడకు వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారని.. లోకేష్ వెంట నడుస్తున్న జన ప్రవాహమే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అన్నారు. ప్రజలతో మమేకమవుతూనే.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారని.. పల్నాడులో అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని.. ప్రజల సమస్యలు కష్టాలను విని లోకేష్ వారికి భరోసా కల్పించారని తెలిపారు. మహిళలు యువత బీసీలు ముస్లింలు లంబాడీలు సర్పంచులు తదితరులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారని ప్రత్తిపాటి వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగడుతున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు. వైకాపా పాలనలో జరిగిన అరాచకాలన్నీ యువగళం పాదయాత్ర ద్వారా బయటకొస్తున్నాయని.. వైకాపాను శాశ్వతంగా బహిష్కరించే రోజులు దగ్గర పడ్డాయని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## వర్షం వచ్చింది.. రోడ్డు మాయమైంది.



**శుభ తెలంగాణ :పల్నాడు జిల్లా) ఆగస్టు 13 :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ప్రధాన రహదారి పోలీస్ కాంప్లెక్స్ మరియు వీర్ల అంకాలమ్మ తల్లి గుడికి వెళ్లే ప్రధాన రహదారి వర్షం వస్తే రోడ్డు మాయమైపోతుంది కాల్వ రంధ్రాలు బుడిపోయి వర్షపు నీరు రోడ్డుపై చేరుతుంది పాదాచారులు టూ వీలర్స్ బైక్లు నీళ్లలో నిలిచిపోయి కింద పడిపోతున్నారు తక్షణమే అధికారులు బూడిపోయిన కాల్వ రంధ్రాలను తీసి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజల కోరుతున్నారు.

## లా అండ్ ఆర్డర్ దెబ్బ తీస్తే కఠిన చర్యలే.!! ::డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి



**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట) ఆగస్టు 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేలేదని ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. ఇవాళ (శనివారం) పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో డీజీపీ పర్యటించారు. ఈసందర్భంగా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పుంగనూరులో పోలీసులపై అల్లరి మూకలు చేసిన దాడులను ఖండించారు. ఈ కేసులో ఇప్పటి వరకు సుమారు 80 మందిని అదుపులోకి తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా సరే పోలీసుల మీద దాడి చేస్తే.. కఠిన చర్యలు తప్పవు అని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు..

అయితే, పుంగనూర్ లో దాడికి పాల్పడింది స్థానికులా, లేక బయట నుంచి వచ్చిన వ్యక్తులా అన్నదానిపై లోతైన విచారణ చేస్తున్నామని డీజీపీ రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థ అందరి కోసం పనిచేస్తుందని రాజకీయ పార్టీలు గుర్తించుకోని తమకు సహకరించాలి అని ఆయన తెలిపారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో కొత్త ఒరవడి సృష్టించాం.. 1.40 లక్షల మంది మహిళలు దిశా యాప్‌లో రిజిస్టర్ అయ్యారు అని ఈ సందర్భంగా డీజీపీ చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 27 వేల మంది మహిళలు ఈ యాప్ ద్వారా పోలీసులకు కంప్లైంట్ చేశారు.. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో 20 శాతం నేరాలు తగ్గుముఖం పట్టాయని ఏపీ డీజీపీ తెలిపారు.


## ఎంతో మంది జీవితాల్లో ఉపాది వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అయోధ్య రామిరెడ్డి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 13:** గౌరవ రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు - కృష్ణా - ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి గారి జన్మదిన వేడుకలు గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ నందు గల గుంటూరు - కృష్ణా - ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్స్ వారి కార్యాలయంలో ఘనంగా జరిగాయి గౌరవ శాసనమండలి సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు - కృష్ణా -ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గుంటూరు పార్లమెంట్ ఇన్చార్జ్ శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు డిప్యూటి మేయర్లు శ్రీ డైమండ్ బాబు షేక్ సజీలా గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ నాయకురాలు షేక్ నూరీ ఫాతిమా వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డైరెక్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయోధ్య రామిరెడ్డి గారి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం గౌరవ శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ అయోధ్య రామిరెడ్డి వ్యక్తి కాదని ఆయన ఒక వ్యవస్థ అని అభివర్ణించారు ఆయన స్థాపించిన కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. వ్యాపారవేత్తగానే కాకుండా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి అని చెప్పారు. అయోధ్య రామిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గొప్ప ఆస్తి అని కీర్తించారు. రీజనల్ కో-ఆర్డినేటర్ గా మన అందరికి అందుబాటులో ఉండటం కొండంత అండ అన్నారు జగన్ ని మరోమారు ముఖ్యమంత్రి అవ్వాలని గుంటూరు %--% కృష్ణా %--% ఎన్టీఆర్ జిల్లాల్లో వైసీపీ ఘన విజయం సాధించాలని పార్టీని ముందుకు నడిపిస్తున్న ఎంపీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ు

# కండ్లకలక



**శుభ తెలంగాణ :ప్రకాశం జిల్లా ప్రతినిధి ఆగస్ట్12:** కండ్లకలక, సాధారణంగా గొంతు కళ్ళు అని కూడా పిలుస్తారు, మీ కంటి యొక్క పారదర్శక పొర, కండ్లకలక, బాక్టీరియా, వైరల్ లేదా అలెర్జీ భాగాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ లేదా చికాకు కారణంగా ఎర్రబడినప్పుడు సంభవిస్తుంది. ఇది సంభవించినప్పుడు, కండ్లకలక లోపల రక్త నాళాలు ఎర్రబడి, మీ కళ్ళు కనిపించే విధంగా గులాబీ లేదా ఎరుపు రంగులోకి మారుతాయి. పూర్తి పరీక్ష మాత్రమే కండ్లకలక యొక్క కారణాన్ని నిర్ధారించడంలో సహాయపడుతుంది. ఇది చికాకు కలిగించవచ్చు, సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే మాత్రమే కండ్లకలక దృష్టిని ప్రభావితం చేస్తుంది.

**కండ్లకలక యొక్క లక్షణాలు ఏమిటి?**

కండ్లకలక ఒకటి లేదా రెండు కళ్ళను ప్రభావితం చేయవచ్చు, ఇది లక్షణాలను నిర్ణయించే రుగ్మత యొక్క కారణం. వాటిలో ఉన్నవి:

ఎరుపు రంగు

దురదజి

**భయంకరమైన అనుభూతి, ముఖ్యంగా రెప్పపాటు**

కనురెప్పలు తెరుచుకోకుండా నిరోధించే కనురెప్పల చుట్టూ ఒక క్రస్ట్ వంటి నిర్మాణాన్ని ఏర్పరుస్తుంది

నిరంతరం చిరిగిపోవడం

**కండ్లకలక యొక్క కారణాలు ఏమిటి?**

కండ్లకలక సంభవించడానికి కారణాలు అలెర్జీ కారకాలకు లేదా బాక్టీరియల్ లేదా వైరల్ భాగాలకు ప్రతిచర్య నుండి మారవచ్చు. గొంతు నొప్పిని ఎలా ఎదుర్కోవాలో అర్థం చేసుకోవడానికి, మీరు మొదట సమస్యకు కారణమేమిటో తెలుసుకోవాలి.

వైరల్ లేదా బాక్టీరియల్ కండ్లకలక: వైరల్ లేదా బ్యాక్టీరియల్ కండ్లకలక ఒకటి లేదా రెండు కళ్ళను ప్రభావితం చేయవచ్చు. వైరల్ కాన్జూక్టివిటిస్లో తరచుగా నీటి ఉత్సర్గ కనిపిస్తుంది. బాక్టీరియల్ కంజక్టివిటిస్‌లో, మందంగా, పసుపు-ఆకుపచ్చ డిశ్చార్జ్ కనిపిస్తుంది. ఈ లక్షణాలు తరచుగా జలుబు లేదా శ్వాసకోశ సంక్రమణ లక్షణాలతో గందరగోళం చెందుతాయి. అయితే, రెండు కారణాలు చాలా అంటువ్యాధి. అందువల్ల వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అలెర్జీ కండ్లకలక: అలెర్జీ కండ్లకలక తరచుగా అలెర్జీ కారకాలకు ప్రతిచర్యగా రెండు కళ్ళను ప్రభావితం చేస్తుంది. ఈ అలెర్జీ కారకాలను ఎదుర్కోవడానికి, మీ శరీరం ఇమ్యునోగ్లోబులిన్ %జు (×స్త్రజు%) అని పిలువబడే ప్రతిరోధకాలను సృష్టిస్తుంది, ఇది మాస్ట్ మరియు హిస్టామిన్లు అని పిలువబడే ప్రత్యేక కణాలను ప్రేరేపిస్తుంది. ఈ ప్రత్యేకమైన కణాలు, అలెర్జీ సంకేతాలు మరియు లక్షణాలను ఉత్పత్తి చేస్తాయి.

చికాకు ఫలితంగా కండ్లకలక: కంటిలోని కొన్ని రసాయనాలు లేదా విదేశీ వస్తువులు కూడా కండ్లకలకకు దారితీయవచ్చు. మీ శరీరం సహజంగా ఈ చికాకులను పారవేసేందుకు ప్రతిస్పందిస్తుంది కాబట్టి, కండ్లకలక యొక్క లక్షణాలు తలెత్తుతాయి.

**సి ఆంజంక్టివిటిస్ యొక్క పరిణామాలు:**

కండ్లకలక అనేది ప్రమాదకరం కానప్పటికీ, కార్నియాకు శాశ్వత నష్టం కలిగించే లక్షణాలు ఇది. ఇది, మీ దృష్టిని ప్రభావితం చేస్తుంది. తక్షణ మూల్యాంకనం మరియు చికిత్స ఈ సంక్లిష్టతతో సంబంధం ఉన్న ప్రమాదాలు మరియు అవకాశాలను తగ్గిస్తుంది.

**కండ్లకలక చికిత్స:**

కండ్లకలక చికిత్స రుగ్మత యొక్క కారణంపై ఆధారపడి ఉంటుంది. సమగ్ర రోగ నిర్ధారణ తర్వాత, మీ డాక్టర్ సూచించవచ్చు

బాక్టీరియల్ కండ్లకలక కోసం యాంటీబయాటిక్ కంటి చుక్కలు లేదా లేపనాలు, ఇది వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడానికి కూడా సహాయపడుతుంది

వైరల్ కాన్జూక్టివిటిస్‌కు చికిత్స లేనప్పటికీ, చాలా సందర్భాలలో యాంటీవైరల్ మందులను సిఫార్సు చేయవచ్చుబీ అయినప్పటికీ, వైరల్ కాన్జూక్టివిటిస్ దానంతట అదే క్లియర్ అవుతుంది

అలెర్జీ కండ్లకలక కోసం, అలెర్జీ ప్రతిచర్యను నియంత్రించడానికి లేదా మంటను నియంత్రించడానికి కంటి చుక్కలను అందించవచ్చు

అదే సమయంలో, ఏదైనా బ్యాక్టీరియా లేదా వైరల్ కండ్లకలక వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి మీరు ప్రాథమిక పరిశుభ్రత అలవాట్లను నిర్వహిస్తున్నారని నిర్ధారించుకోండి.

## ప్రజాసేవ చేయడంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అందరికి ఆదర్శమని జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరుజిల్లా కార్యదర్శి తోట రాజారమేష్



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 13** చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామములో చిలకలూరిపేట జనసేనపార్టీ, అంజలీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం కార్యక్రమానికి రాజారమేష్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు అనంతరం వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు ఈ వైద్య శిబిరంలో సుమారు 340 మంది పాల్గొన్నారు మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ భాషా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్ డాక్టర్ గోవిందరాజు షబేనుల్లా జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని మునీర్ హసన్ కొమ్మూరి అంకారావు రంగిశెట్టి ఉపేంద్ర కందుల ప్రసన్న చంద్రశేఖర్ గోపి ఇంటూరి గోపి సదా వేణు సలాం తేజ రబ్బానీ అనిల్ ఖదీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట ఆర్డీవోని కలిసిన నాదెండ్ల టీడీపీ శ్రేణులు



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 13** ఎండుగు%శీ%పాలెం ఐదవ వార్డు టీడీపీ అభ్యర్థి కోటమ్మని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని పిర్యాదు రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కోటమ్మని పాల్గొనకుండా అధికారులతో కలిసి వైసీపీ నేతలు వేధిస్తున్నారని టీడీపీ శ్రేణుల ఆరోపణ.

ఎన్నికల్లో కోటమ్మ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కి వినతిపత్రం.

## రైతన్న రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయ లక్ష్మి



**శుభ తెలంగాణ : మహబూబాబాద్ జిల్లా బయ్యారం:. .** రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టి విజయం సాధిస్తుందని రైతన్న రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టి నాయకురాలు బానోత్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలో కొత్త పేట పంచాయితి నుండి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు బారీ కార్ల, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టిని గెలిపిస్తే నాయకులు మాత్రం గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం పార్టి ఫిరాయింపులకు పాల్పడుతున్నారని , నియోజక వర్గ ప్రజలను మోసం చేయడం పరిపాటిగా మారిందని . ఈసారి ఎన్నికలలో ప్రజలు మోస పోకుండా సరైన వారిని ఎన్నుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ప్రభత్వం ఎన్నికల హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండి పడ్డారు. రైతులకు రుణ మాఫి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కళగానే మిగిలి పోయాయాని అన్నారు. నిజమైన రైతన్న రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫి, పేదలకు ఇండ్లకు 5 లక్షలు , నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా ఫెన్సన్ దారులకు 4 వేల ఫెన్షన ఇస్తామని హామి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్,బిందు, పార్వతి, పల్లవి, భీముడు, కొత్త పేట, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

- ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు...
- భారత దేశ స్వాతంత్ర్యంకై ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్ : రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్..

**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 12 శుభ తెలంగాణ :**భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లోక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను, మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంకుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్ అన్నారు. శనివారం తుర్కాయంజాల్ మున్సిపాలిటీ పరిదిలో ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. దానిలో భాగంగా మన్నేగుడ చౌరస్తాలోని ఎఐఎస్ఎఫ్ దిమ్మె వద్ద ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగురవేసి అనంతరం మాట్లాడుతూ.. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 12 ఆగస్టు 1936న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు - పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశ స్వతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, 2000 సంవత్సరంలో బికాం విద్యార్థులకు బి.ఎడ్ లో అవకాశం ఇవ్వాలని వీరోచిత పోరాటం, హాస్టళ్ళ సమస్యలపై, మండల పరిధిలోని తుర్కాయంజాల్ కేంద్రంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పటుకై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఎంతోమంది రాజకీయవేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. 87 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యావిధానంకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను, మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంకుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, మీరే గనక అభివృద్ధి చేసింటే ఈ అనుమతి వేటు ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలతో సహా మీడియాను అనుమతించడం లేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో కనబడుతుందని, రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేవని విద్యార్థి సంఘాలు విద్యార్థులు పడే గోసను చూసి మీడియా సహాయంతో కవరేజ్ చేస్తుండడంతో ఎక్కడ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భయపడి విద్యార్థి సంఘాలను లోపలికి రానివ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి ఉద్యమాలను అణచి వెయ్యాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పల్లపు శివ కుమార్, గోవర్ధన్, గండికోట శివ, వివేక్, సంసోన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సైనికుల సేవలు మరువలేనివి.

- మేరా మిట్టి మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా మాజీ బిఎస్ఎఫ్ జవాన్ ధరావత్ భాస్కర్ ను శాలువా కప్పి సన్మానించడం జరిగింది
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య



**శుభ తెలంగాణ తొర్రూర్ డివిజన్ :**మాజీ జవాన్ కు సన్మానం.
ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక దుబ్బ తండా కు చెందిన మాజీ బీఎస్ ఎఫ్ జవాన్ ధరావత్ భాస్కర్ గారిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమం చేపట్టి స్వాతంత్ర్య సమర యోధులు,మాజీ సైనికులను సన్మానించి వారి సేవలను కొనియాడడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతీ గ్రామంలో మట్టి సేకరించి డిల్లీ లో స్వాతంత్ర్య సమర యోధుల స్మారకం గా నిర్మిస్తున్న స్మృతివనం లో కలిపి వారి సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు రేపు దేశ వ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేసి ఈ మహోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.దేశ సరిహద్దు లో తమ ప్రాణాలను అడ్డు పెట్టి మన ప్రాణాలను రక్షిస్తున్న సైనికుల సేవలు మరువలేనివి, వెలకట్టలేనిది అని తెలిపారు.సైనికుల సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం గుర్తింపు ఇవ్వడం లేదు అని,గతంలో సైనికులకు ప్రభుత్వాలు భూములను కేటాయించి వారికి ఇచ్చే దని, కేసీఆర్ సర్కారు మాత్రం సైనికులకు భూములు కేటాయించే అవకాశం లేకుండా జీవో ఎత్తివేసింది అని,వారి సేవలను అపహస్యం చేయడం సరికాదని ప్రభుత్వం పునరాలోచన చేసి దేశ రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న సైనికులకు ప్రభుత్వ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

# గడప -గడప లో సంతోషాల వెల్లువ

- విశ్వసనీయతకు మారుపేరు జగనన్న
- ఎమ్మెల్యే కె.పి



**శుభ తెలంగాణ :మార్కాపురం ఆగస్ట్12:**ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాని కుటుంబానికి భరోసాగా ఉంటూ గడప గడపలో సంతోషాన్ని అందచేస్తున్నారని ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం 10 వ వార్డు సచివాలయం పరిధిలోని 16 వ వార్డు లో నిర్వహించిన 199 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి పలు అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్డు సైడ్ డ్రైనేజ్ లను ప్రారంభించడం జరరిగింది. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యే కెపి కి, ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేండ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించడం జరిగింది.రాబోయే ఎన్నికల్లో మమ్మల్ని పెద్ద ఎత్తున ఆశీర్వదించాలని, జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చెయ్యాలని ఈ సందర్బంగా ప్రతి అక్కకి, ప్రతి చెల్లమ్మనీ, ప్రతి సోదరుడినీ, ప్రతి అవ్వనీ, తాతనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటిసి, మండల కన్వీనర్ ,గృహ సారథులు, ఎంపిడిఓ, మండల సచివాలయం కన్వీనర్,ఎంపీ టీ సిలు,సర్పంచులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఇళ్ల స్థలాలపై సీఎస్ సమీక్ష.



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) ఆగస్టు 13 :**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే అంశంపై శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు.
వివిధ ఉద్యోగ సంఘాల హౌసింగ్ సొసైటీల వారీగా ఇళ్ళ స్థలాలకు ఎంత మేర భూమి అవసరం ఉంది పరిశీలన జరపాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసీఎల్ఏ జీ.సాయి ప్రసాద్ కు సీఎస్ సూచించారు.
అంతేగాక ఈవిషయమై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించి ఒక నివేదిక సమర్పించాలని ఆదేశించారు.పది రోజుల్లో ఉద్యోగుల ఇళ్ళ స్థలాల అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అన్నారు.

# సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

PRTU( నాయకులు రాగిరి చంద్రశేఖర్ రాయిపెల్లి యాకయ్య




**శుభ తెలంగాణ :**ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల శాపంగా మారి ఎంతోమంది కుటుంబాలను అతలాకుతలం చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని %ూ=ుఖ% దంతాలపల్లి మండల శాఖ అధ్యక్షులు రాగిరిచంద్రశేఖర్ మరియు %ూ=ుఖ% తొర్రుర్ నాయకులు రాయిపెల్లి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు ఇందిరా పార్కులో %ుజూుజుఖ% రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో జరిగే సిపిఎస్ రద్దు %ూూ% సాకార సభకు వారు పూర్తి మద్దతు ప్రకటించి ఇక్కడనుంచి వాహనాలలో బయలుదేరేటువంటి సందర్భంగా జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా చంద్రశేఖర్ గారు,యాకయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులు మూడు దశాబ్దాలు పైగా సేవ చేసి ప్రశాంతంగా విశ్రాంతి తీసుకునే సందర్భంలో వారి యొక్క ప్రాథమిక అవసరాలకు అందించే పెన్షన్ తీసివేయడం సరైన విధానం కాదని తక్షణమే సిపిఎస్ ను రద్దుచేసి%ూూ% ను పునరుద్ధరించాలని కోరారు

పెన్షన్ అనేటువంటిది ప్రభుత్వం వేసే బిక్ష కాదని అది ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క హక్కు అని ఐదు సంవత్సరాలు పరిపాలించే నాయకులకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వాలు మూడు దశాబ్దాలు పైగా సర్వీస్ అందించినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు కేంద్ర ప్రభుత్వంపై సాకులు చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్రెండ్లీ ఎంప్లాయ్ గవర్నమెంట్ అని చెప్పుకునే ప్రభుత్వం వెంటనే ఈ విషయం పట్ల సానుకూలంగా స్పందించి త్వరగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరారు ఉద్యోగుల నుండి ఒత్తిడి పెరగడంతో ఇటీవల కాలంలో పంజాబ్ చత్తీస్ ఘడ్,హిమాచల్ ప్రదేశ్ రాజస్థాన్ ఝార?ండ్ వంటి రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాయని గుర్తు చేస్తూఅదే కోవలో దక్షిణాదిలో పాత పెన్షన్ అమలు చేసే విధంగా మన తెలంగాణ రాష్ట్రం నిలవాలని కోరారు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని అలాంటి ఉద్యోగస్తుల యొక్క డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ఉద్యమ ప్రభుత్వంపై ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి%ూ=ుఖ% మండల శాఖ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న %జూూ% మండల అధ్యక్షులు సాయి%ూ=ుఖ% జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గునిగంటి శ్రీనివాస్ నాయకులు యాకమల్లయ్య,యాకూబ్ అలి, ప్రవీణ్ రెడ్డి ,సిహెచ్ శ్రీనివాస్,గొడిశాల రఘు, కొమ్మనబోయిన వెంకన్న కోట విజయ్,గుర్రం సుమన్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య



**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఆదివారం జరిగే ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. శనివారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామ ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద బోనాల పండుగ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బోనాలతో విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయం చుట్టూ పరిసరాల ప్రాంతాల్లో డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి, మట్టిని చదును చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఆనవాయితీగా వస్తుందని, గత సంవత్సరం ముత్యాలమ్మ తల్లి దేవాలయాన్ని నూతనంగా నిర్మించి, అద్దాలమేడలాగా తీర్చిదిద్దడంతో పాటు ముత్యాలమ్మ తల్లి దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు, వాటర్ సౌకర్యం, గుడికి వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు లైటింగ్ మరియు ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బోనాల వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు రానున్నారని, కావున ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# సామాజిక సేవలకు జన్మదినాలు నాంది కావాలి



**జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**

**జన్మదినాలు సామాజిక సేవకు నాందిగా మారాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు.**

**శుభ తెలంగాణ :**సీనియర్ జర్నలిస్టు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ జన్మదిన వేడుకలు స్నేహితులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జర్నలిస్టులు మరియు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు.
కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...
ఎంత కాలం బతకమన్నది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో చోటు సంపాదించుకున్నామన్నది ముఖ్యమని తెలిపారు. జన్మదినం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, ఆ రోజును ఉత్తమంగా తీర్చిదిదుకోవాలని కోరారు. 100 ఏళ్ల జీవిత ప్రయాణంలో వెయ్యేళ్లకు సరిపడా మంచి పేరు సాధించాలని కోరారు. ఫోర్త్ ఎస్టేట్ గా పేరొందిన జర్నలిస్టులు సమాజ మార్పుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, స్థానికులు రాయిశెట్టి వెంకన్న, యాకేందర్, జర్నలిస్టులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, లకావత్ యాదగిరి నాయక్, గిరికత్తుల శ్రీనివాస్, గజ్జల వినోద్ రెడ్డి,కొయ్యడ సాంబశివ, బంజాల శ్రీకాంత్, మేరుగు రమేష్, కొండం అశోక్ రెడ్డి, ఆడెం కృష్ణ, సీహెచ్ రాము, జిలుకర రాజు, సాదు సుమన్ , బోలగాని రవి,నిమ్మల రవి, రామ్మూర్తి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వాళ్లందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ కీసర మండలం పరిధి లో అర్హులైన ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించకుండా ఆలస్యం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2023 ఆగస్టు 12 శనివారం రోజున ఛలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన బీజేపి మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ రూరల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ నుండి 718 డబుల్ బెడ్ రూం ఇండ్ల అప్లికేషన్లను కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి ని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు కొంపల్లి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల అప్లికేషన్ లని మేడ్చల్ జిల్లా అర్హులైన ప్రతి పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన వాళ్లందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తుంది, రాష్ట్ర నాయకుడు కొంపల్లి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్లికేషన్లని బీజేపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ అందజేయడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.

- బియ్యం అందజేసిన రిటైర్డు టీచర్.



**గూడూరు మహబూబాబాద్. శుభ తెలంగాణ :**ఇటీవల ఎస్సీ కాలనీకి చెందిన నాగేల్లి సందీప్ గుండెపోటుతో మరణించడంతో కుటుంబానికి రిటైర్డ్ టీచర్ నాయిని.వెంకటేశ్వర్లు ఒక 1క్వింట బియ్యం అందజేశారు. సందీప్ తల్లిదండ్రులకు ఆయన భార్యకు వెంకటేశ్వర్లు మనోధైర్యం నింపారు. గూడూరు మండలంలోనీ ఏ ఇంట్లోనైనా పేదరికంలో ఉన్నవారైనా, లేదా ఆ ఇంట్లో ఎవరైనా మరణించిన ఆ కుటుంబానికి ధైర్యం ఇస్తూ ఆర్థిక సాయం చేస్తున్న గొప్ప మానవతా మూర్తి నాయిని.వెంకటేశ్వర్లు కు,వారీ కుటుంబానికి, ప్రతి కుటుంబం, రుణపడి ఉంటుందని మాల మహానాడు సభ్యులైన ఓస.రమేష్ తెలిపారు. కార్యక్రమంలో నాగేల్లి పెద్ద వెంకన్న,వగ్గుల విజయ్, బత్తుల సారయ్య, కణుకుల యాకాంబరం, నాగేల్లి చిన్న వెంకన్న, నీలం వెంకన్న, తోగరు ఎల్లయ్య, బత్తుల సంపత్, బత్తుల.నరసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని నాతాళ్ళగూడెం గ్రామం లో ఇటీవల విద్యుత్ షాక్ తో యువ రైతు జెట్ట లింగస్వామి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి,30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఎంపీపీ నూతి రమేష్ రాజు, సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మోటే నరసింహ,మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమళ్ళ బాలేశ్వర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు,నాయకులు పరందాములు,బుచ్చయ్య, బోళ్ళ శ్రీనివాస్,బత్తిని లింగయ్య, సహదేవ, కంకల కిష్టయ్య,కాసుల వెంకన్న,కొండూరు సాయి, మోటే లింగస్వామి,సంజీవ, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న కారు

**ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు**



**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది వివరాల్లోకి వెళితే కొత్తగూడెం నుంచి వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఆళ్లపల్లి వైపు నుంచి వస్తున్న కారు గొల్లపల్లి దాటాక ఫారెస్ట్ లో ఢీ కొట్టింది ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణంలో తీవ్రగాయాలు వారి వివరాలు చింతోనిచిలక గ్రామం చెందిన ఈసం గోపాలస్వామి మెట్ల కుమారి మేళ్లమడుగు రాధ సంపత్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ రమేష్ కు గాయాలయ్యాయి హుటాహుటిన 108 ఫోన్ చేసి హాస్పిటల్ కు తరలించారు తూర్పు గూడెం వాసి ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీరామ్ ములుగు జిల్లాలో పనిచేస్తున్నాడు సంపత్ నగరం తన పొలం పనులు కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన జరిగింది

# జర్నలిస్టులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- ఇండ్ల స్థలాలకై ఎమ్మెల్యేకు వినతి
- మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ గుర్తింపు కార్డుల అందజేత

( మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మల్కాజిగిరి ప్రెస్ రి.నెం (518/2023) ఆధ్వర్యంలో శనివారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిలో భాగంగా ప్రెస్‌క్లబ్ రూపొందించిన గుర్తింపు కార్డులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఆహర్నిశలు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌తో చర్చించి తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో ప్రత్యేక ఫండ్‌ను ఏర్పాటు చేసుకునే విధంగా ఉండాలని, తోటి జర్నలిస్టులకు ఎవరికైనా ఆపద వచ్చిన సమయంలో ఆదుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణం విషయంలో ప్రత్యేక చొరవ చూపనున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే తాను మరింత వెచ్చించి నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్.బాలరాజు, ప్రధాన కార్యదర్శి వై.విశాల్, కోశాధికారి రహమాన్, సలహాదారులు ఎన్.కె.ఆర్. మూర్తి, డి.మోహన్‌రావు, గోన సన్నెల్ రెడ్డి, జి.లవ కుమార్, బి.బిక్షపతి, టి.మాధవ రాయుడు, జి.సంగమేష్, గౌరవ అధ్యక్షులు రవి యాదవ్, ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, పవన్ కుమార్. మనోహర్.బి, కుమార్, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, సుధాకర్, మండే సురేష్, కుమ్మరి రాజు, సభ్యులు మహేందర్, ప్రశాంత్, సత్యనారాయణ, సంతోష్ కుమార్‌లతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**శుభ తెలంగాణ :**అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం కంగ్టి మండల పరిధిలోని తుర్కావడ్గావ్ గ్రామానికి చెందిన 20మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండావాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలిచావులు ఉండేవని, నేటి కెసిఆర్ పాలనలో రాష్ట్రం లో ప్రజలు మూడుపూటలు కడుపు నింపుతున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత విద్యుత్ 24 గంటల అందిస్తున్నామన్నారు.
యావత్ భారతదేశం ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలనే పకడ్బందీగా అమలవుతున్నాయంటూ కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో పెను ప్రకంకపలను సృష్టించినన కేసిఆర్ పాత్ర కీలకం కానుందని అన్నారు. తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్టు తెలిపినారు. చేరిన వారిలో దేవిదాస్, బాబు, ప్రకాష్, సతీష్, దయానంద్, దయానంద్ తదితరులు ఉన్నారు.

# కలియుగ వైకుంఠ వాసుడు, ఆనంద్ బాగ్ శ్రీనివాసుడు



**శుభ తెలంగాణ :**అధిక శ్రావణం శనివారం ఏకాదశి పర్వదినం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో కొబ్బరికాయలతో ( పూర్ణఫలం) ల అలంకరణలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు.
అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీందర్ రెడ్డి అన్నారు. మధ్యాహ్నం 12:30 ల నుండి ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ గావించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిత్తయ్యకి నివాళి



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు కావలి చిత్తయ్య అనారోగ్యంతో మరణించారు దీనికి పోల్కంపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సంధ్బంగా సిఐటియు మండల నాయకులు చెరుకూరి నరసింహ మాట్లాడుతు చిత్తయ్య మరణం భవన నిర్మాణ కార్మిక సంఘనికి తీరని లోటని పేర్కొన్నారు. అయన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముద్దుండి పనిచేసేవారాని గుర్తుచేశారు. వారి కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బతెం బిక్షపతి,కావాలి బాలరాజు, సహాకాయ కార్యదర్శులు పంది ధనేశ్వర్,కావలి నరసింహ,కమిటీ సభ్యులు పూల శీను,కొమ్మిడినర్సింహారెడ్డి,రాము,గూడెం దానయ్య,నీరుడు నరసింహ,కావాలి కృష్ణ, వడ్డేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# దివికేగిన ఓ అరుణతార తుమ్మల నరసయ్య: సిఎన్ రెడ్డి



**శుభ తెలంగాణ :** వలిగొండ మండల మాజీ ఎంపిపి,ఆరూర్ మాజీ సర్పంచ్ తుమ్మల నరసయ్య నిన్న తిరుపతిలో గుండె నొప్పితో అకాల మరణం చెందగా ఈ రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సి ఎన్ రెడ్డి నర్సయ్య స్వగ్రామం అయిన నర్సాయి గూడెం గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుమారుడు శ్రీనివాస్ ని,కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజెసి,నర్సయ్య అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఎన్ రెడ్డి మాట్లాడుతూ తుమ్మల నర్సయ్య వలిగొండ మండల ఎంపిపి గా, అరూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజలకు అనేక సేవలను అందించిన ఒక మంచి నాయకుణ్ణి కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. వీరితో పాటు ఆరుర్ గ్రామస్తులు, తుమ్మల నర్సయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఎన్నిక



**శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పని చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్ లో ఆయన యాచారం మండల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కే శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అమృత సాగర్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, ఎంపీటీసీ అరవింద్ నాయక్, సర్పంచ్ దూస రమేష్, పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహా, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ ఇతరులను మండల సమన్వయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ టిపిసిసి నేత రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే కైవసంగా ముందుకు వెళ్తుందని అన్నారు. రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనేవి నెరవేర్చలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలకు ఏ మేలు జరగకపోగా ప్రజలు ప్రభుత్వ పాలనతో విసుగెత్తిపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూనే నిత్యం ప్రజలతో మమేకమవుతూనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమార్ధమై చేపట్టనున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్ని ప్రజలకు వివరించాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న అభివృద్ధి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# గ్రామాల్లో పశువులకు టీకాలు ఇస్తున్న వెటర్నరీ డాక్టర్లు



**శుభ తెలంగాణ :** జనగామ జిల్లా:లి కొడకండ్ల మండలంలోని బొడోనికుంటా తండా గ్రామ పంచాయతీ లో శనివారం వెటర్నరీ డాక్టర్లు పశువులకు టీకాలు వేశారు. పశువులకు,బర్లకు మొదలైన పెంపుడు జంతువులకు సీజన్ వ్యాధులు అయినా ఎల్సిడి లంపి, గాలికుంటు వంటి వ్యాధుల బారిన ప్రబలకుండా ,వచ్చిన వ్యాధులతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు గా వ్యక్సిన్ లు,నట్టల గోళీలు ఇస్తున్నామని 170 తెల్ల పశువులు,20 నల్ల పశువులు టీకాలు ఇచ్చామని వెటర్నరీ ఆఫీసర్ తెలియజేశారు.

# అన్ని వర్గాల సంక్షేమ పథకాల అమలుకు సీఎం కెసిఆర్ పెద్ద పీట!

- తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పథకం బిసి బంధు పథకం
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**శుభ తెలంగాణ :**అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ...కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. కుల వృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు ప్రతి పల్లె స్వయం సమృద్ధి సాధించి పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలనే నానుడిని నిజం చేస్తున్నాయి. ఇదే క్రమంలో వెనుకబడిన కుల వృత్తులను బలోపేతం చేసేందుకు బీసీ బంధు పథకం మరింత ఉపయోగపడుతుంది.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల గ్రాంట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది. వృత్తిని నమ్ముకుని ఆధారపడ్డ కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యం. గతంలో కూడా ఆర్థిక సాయం ఇచ్చేవారు కాకపోతే అది అప్పుగా ఇచ్చేవారు. దానికి బ్యాంకుల చుట్టూ తిరిగి ష్యూరిటీ పెట్టి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎలాంటి ష్యూరిటీ లేకుండానే ఉచితంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారు మన ముఖ్యమంత్రి కేసీఆర్. బీసీ కులాల్లో అన్ని కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. ముదిరాజు, బెస్త, గీత కార్మికులు, నాయి బ్రాహ్మణులు, గౌడ్, యాదవ సోదరులు ఇలా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారు. గీత, చేనేత, మత్స్య కార్మికులకు ప్రమాద బీమా,
వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఆయా వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కల్పిస్తున్నది. బ్యాంకుల ద్వారా షూరిటీ, గ్యారెంటీగా లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నేరుగా లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కుల పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ ,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓ రమేష్,డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీ వెల్ఫేర్ డిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు , రైతు సమితి కోఆర్డినేటర్లు, వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రిపోర్టర్ కు ఆర్థిక సహాయం



**శుభ తెలంగాణ :**ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాచారం మండల నందివనపర్తి గ్రామానికి చెందిన పంది రాంచందర్ గాయపడ్డాడని విషయం తెలుసుకొని శనివారం మాజీ సర్పంచ్ రాజు నాయక్ తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి వంతు సహాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధైర్య పడొద్దని తను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే రామచందర్ త్వరగా కోలుకోవాలని కోరుతున్నారు. అనంతరం సహాయం చేసిన రాజునాయక్ కు రాంచందర్ తన కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి, వార్డ్ సభ్యులు కొండాపురం నాగరాజు, కొండాపురం శ్రీశైలం,పంది నర్సింహా, యంజాల చంద్రకాంత్, మూలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ముల ప్రవీణ్ రావు



**శుభ తెలంగాణ :**పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన జాజుల సంజీవ కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల ఛైర్మెన్ కుమ్మరి రామ్మూర్తి, తుర్క విజయ్ తదితరులు ఉన్నారు.

## శాసన మండలి చైర్మన్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని గాడుదుల మల్లేష్ యాదవ్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు మరియు ఘనంగా శాలువా తో సన్మానం చేశారు

## డోర్నకల్ నియోజకవర్గం 200 కోట్లు తో అభివృద్ధి.ఎమ్మెల్యే రెడ్యానాయక్.

**శుభ తెలంగాణ :** డోర్నకల్ మండలంలోని రాయి గూడెం, ములకలపల్లి, మల్లాయకుంట తండా, దాన్యతండ, జోగ్య తండ, చాందావత్ తండా, బొడ్రాయి తండా, గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్స, శంకుస్థాపనలు చేసిన శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్. ప్రతి గ్రామ గ్రామాన డిజె సప్పుట్లు,ఆటపాటలు, కోలాటాలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు మహిళలు గ్రామ ప్రజలు భారీగా స్వాగతం పలికారు. అదేవిధంగా పలు గ్రామాల్లో సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్. అనంతరం పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో 10 ఎకరాలు కొనవచ్చు అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి 200 కోట్లు రూపాయలు విడుదల చేశారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ తెలిపారు. ప్రతి గిరిజన తండాలకు గ్రామపంచాయతీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ అని అన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వ దేహమని, మన రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, నేతన్న, గౌడన్న బీమాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని ఎమ్మెల్యే రెడ్యా అన్నారు. ప్రతి గ్రామానికి,తండాలకు గృహలక్ష్మి పథకం కింద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రతి గ్రామాల్లో అభివృద్ధి కొరకు సిసి రోడ్లను నిర్మిస్తామని, ప్రతి గ్రామానికి దళిత బంధు, బీసీ బందు వచ్చే విధంగా చూస్తామని శాసనసభ్యుడు రెడ్యా నాయక్ సభ ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డిఎస్



బాలునాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్న రమణ, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, జెడ్పిటిసి కమల రామనాథ,మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు ఆంగోత్ హరీష్, సర్పంచులు మంద వరలక్ష్మి నాగేశ్వరరావు,రాంప్రసాద్, ఫుల్ సింగ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నంద నాయక్, సర్పంచ్ గమ్మిరాజు, సర్పంచ్ సరోజ, ఎంపీటీసీ నాగమణి మధు, యూత్ అధ్యక్షులు వీరన్న, మహిళ అధ్యక్షురాలు హైమావతి, ప్రజా ప్రతినిధులు,అధికారులు, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ అంత్యక్రియలకు హాజరైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**శుభ తెలంగాణ :**వలిగొండ మండల మాజీ ఎంపిపి,ఆరూర్ మాజీ సర్పంచ్ తుమ్మల నరసయ్య నిన్న తిరుపతిలో గుండె నొప్పితో అకాల మరణం చెందగా ఈ రోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నర్సయ్య స్వగ్రామం అయిన నర్సాయి గూడెం గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుమారుడు శ్రీనివాస్ ని,కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజెసి,నర్సయ్య అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తుమ్మల నర్సయ్య వలిగొండ మండల ఎంపిపి గా, అరూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజలకు అనేక సేవలను అందించిన ఒక మంచి నాయకుణ్ణి కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, పచ్చిమట్ల శివరాజు గౌడ్, ఎలిమినేటి సురేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

## గొడుగు శ్రీనివాస్ కు ఘనంగా శాలువ తో సన్మానం

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొడుగు శ్రీనివాస్ యాదవ్ నియమించిన శుభ సందర్భంగా ఈరోజు చింతపల్లిలోని హనుమాన్ టెంపుల్ లో బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ మరియు చింతపల్లి మండల హనుమాన్ భక్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చింతపల్లి హనుమన్ గురుస్వామి యాదగిరి.శ్రీనివాస్ కు భగవద్గీత ఇచ్చారు చాలా సంతోషకరం. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు, హనుమాన్ పీఠాధిపతి శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి , హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర అధ్యక్షులు రాయపోల్ మురళి గురుస్వామికి పరమేష్ గురుస్వామి ఏకుల రవి గురుస్వామి గారికి మరియు చింతపల్లి మండల గురుస్వాములకు, హిందూ బంధువులకు, విశ్వహిందు పరిషత్, బజరంగ్దళ్ నాయకులకు, మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక అభినందనలు

## టేకులపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీకి చెందిన గ్యార రామస్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరమర్శించారు

అదే గ్రామానికి చెందిన భుక్య హనుమ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరమర్శించారు

పెగళ్లపాడు గ్రామపంచాయతీకి చెందిన దాసరి రాములు డయాలసిస్ తో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి రాములు పరామర్శించారు

పరామర్శాలో ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, మండల అధికార ప్రతినిధి బానోత్ కిషన్ నాయక్, కుమ్మరి గురవయ్య, కుమ్మరి కిరణ్, బల్లెం బిక్షం, కాలే వంశీ, బర, బానోత్ రవీందర్, మంద రాజు, కొండ బత్తుల శ్యామ్, చిట్టి రాజు, ముచ్చ జయరాజు, తదితరులు

## సీతారామ ప్రాజెక్ట్ జలాలను బయ్యారం మండలానికి ఇవ్వాలి

- సీతారామ ప్రాజెక్టు జలాల సాధనకై ఆగస్టు 16న బయ్యారంలో జరుగు మండల సదస్సును జయప్రదం చేయండి
- అఖిలపక్షం పిలుపు




**శుభ తెలంగాణ :**.. సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన 2016లో ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని రోళ్ళపాడు చెరువులో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా జరిగి ఎనిమిది సంవత్సరాలు పూర్తయినా ఇంతవరకు రోళ్ళపాడు,బయ్యారం చెరువుల కాలువల పనులు నిర్వహించలేదని, ఇల్లందు నియోజకవర్గానికి నీళ్ళివ్వకుండా సుదూర ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించే కుట్ర జరుగుతోందని శనివారం బయ్యారం లో గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వక్తలు విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,ప్రతిఘటన, తెలుగుదేశం తదితర పార్టీల నాయకులు గౌని ఐలయ్య,కంబాల ముసలయ్య, మండ రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు,యస్కే సైదులు, కురియాల చంద్రయ్యలు ప్రసంగిస్తూ సీతారామ ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇల్లెందు నియోజకవర్గాన్ని పక్కకు పెట్టారని, ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన దానికంటే దారుణమైన జలదోపిడి అని వారన్నారు. పాత డిజైన్లో పేర్కొన్న విధంగా బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు జలాలను ఇవ్వాలని, తక్షణమే రోళ్ళపాడు రిజర్వాయర్ పనులకు, బయ్యారం చెరువు పనులకు టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయి సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 16వ తేదీన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటలకు జరిగే అఖిలపక్ష సదస్సు జరుగుతుందని,ఈకార్యక్రమానికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, రామగిరి బిక్షం,రామచంద్రపు మురళి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు నంబూరి మధు తదితరులు పాల్గొన్నారు..

## 14న జరిగే తహసీల్దార్ కార్యాలయ మహాధర్నాను జయప్రదం చేయండి



**శుభ తెలంగాణ :** స్థానిక సమస్యల పరిష్కారం కొరకై ఈనెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు

శనివారం రోజున ధర్నాకి సంబంధించిన కరపత్రాన్ని సిపిఎం కార్యాలయం వద్ద ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక స్థానిక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని వాటి పరిష్కారంలో ప్రభుత్వం,స్థానిక అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు వలిగొండ బ్రిడ్జిపై,నాగారం గ్రామంలో పడిన గుంతలను వెంటనే పూడ్చాలని,వలిగొండ నుండి పులిగిల్ల వరకు బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వలిగొండ మండల కేంద్రంలో సర్వే నెంబర్ 29లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న వారందరిని గ్రామసభల ద్వారా ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను గుర్తించాలని మండల వ్యాప్తంగా సుమారు 15 గ్రామాల్లో కల్వర్టులవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన కల్వర్టుల నిర్మాణం ఎత్తును పెంచుతూ చేపట్టాలని బునాది గాని చెరువును,గోకారం చెరువులను మినీ రిజర్వాయర్లుగా చేసి గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈర్ల పల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్కురి రాంచందర్,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి,కర్ణకంటి యాదయ్య,దొడ్డి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandrShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com